

# జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 158 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 09, మే 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# తమిళనాడు రాజ'కీయం'!

● టివికే పార్టీకి తప్పని కష్టాలు ● కేంద్రం కుట్రల్లో ప్రభుత్వ ఏర్పాటుకు అడుగడుగునా అడ్డంకులు ● ప్రతిపక్ష పార్టీలతో కేంద్రం రాజకీయలాడిస్తోంది.? ● కాంగ్రెస్ మద్దతుతో గట్టెక్కనున్న టీవీకే పార్టీ ● ప్రజల మద్దతు బలం చేకూర్చినప్పటికి రాజకీయాలు నాటకాలు ఆడుతున్నాయి ● విజయ్ గెలుపు చారిత్రాత్మకమని తెలిసే తిప్పలు పెడుతున్నారు ● ఒంటరి పోరు చరిత్రను మార్చిన తీరు కనుమరుగు చేయాలని చూస్తున్నారు ● నూతన ప్రభుత్వం ఏర్పాటుకు సర్వం రంగం సిద్ధం ● అడ్డంకులను దాటుకెళుతున్న టీవీకే పార్టీ ● ప్రజాస్వామ్య విరుద్ధపు అధికారం కోసం దోస్తీ కడుతున్న విపక్షాలు ● అధికారం ఏర్పాటు చేసి తీరుతాం టీవీకే పార్టీ అధినేత ధీమా ● డాక్టర్ బరిగెల శివ



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజాస్వామ్య ఎన్నికలు విజయంతో కూడిన ఫలితాలను ఇస్తే తమిళనాడు రాజకీయ పార్టీలు రాజకీయాలు ఆడుతున్నాయని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు.ఎన్నికల ముందు జరిగిన పరిణామాలను ఏ ఒక్కటిని పరిగణలోనికి తీసుకోకుండా టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ జోసెఫ్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి గెలుపొందిన తీరు భవిష్యత్ తరానికి యువతకు రాజకీయ భవిష్యత్తును చేకూర్చే విధంగా ఉందని తెలియజేస్తున్నప్పటికిని చారిత్రాత్మకమైన విజయాన్ని చరిత్ర లేకుండా చేయాలని తీవ్రమైన

- మిగతా 2లో..



## వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం కొడంగల్ ప్రతిష్ఠను మరింత పెంచుతుంది: రేవంత్ రెడ్డి

కొడంగల్ బాలాజీ ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన సీఎం

అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా గ్రూపులు పక్కన పెట్టాలన్న సీఎం

కొడంగల్‌ను రాష్ట్రానికే కాకుండా దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్న రేవంత్ రెడ్డి



6

## హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన.. ఆ ప్రాంతాల్లో డ్రోన్లు ఎగురవేయవద్దు!

ఎల్లుండి హైదరాబాద్‌కు రానున్న ప్రధాని మోదీ
బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఆంక్షలు
రేపు అర్ధరాత్రి నుంచి 24 గంటల పాటు ం అమల్లో ఆంక్షలు
డ్రోన్లు, పారా గ్లైడర్లను ఎగురవేయడం నిషేధం



6

## ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం

5

అంతర్జాతీయ తలసేమియా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

## కేటీఆర్‌లా దోచుకోవడం, దాచుకోవడం తెలియదు: బండి సంజయ్ ఆగ్రహం

బీఆర్ఎస్ హయాంలో రైతులకు బేడీలు వేసి ఇబ్బందులకు గురి చేశారన్న బండి సంజయ్
అలా హింసించడం తమకు తెలియదన్న బండి సంజయ్
వారిలా డ్రగ్స్ తీసుకోవడం తనకు తెలియదని వ్యాఖ్య



6



## హత్య కేసును నేరుగా పరిశీలిస్తున్న డీజీపి

కఠిన కేసు విచారణలో డీజీపి పర్యవేక్షణ
వివరాల సేకరణలో నేరుగా విచారిస్తున్న రాష్ట్ర పోలీస్ బాస్
లా అండ్ ఆర్డర్ డిజిపి, హైదరాబాద్ సీపితో కలిసి విచారిస్తున్నారు

హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :

హైదరాబాదులోని ప్రశాసన్ నగర్ ప్రాంతంలో శుక్రవారం నాడు రిటైర్డ్ ఐపిఎస్ అధికారి వినయ్ రంజన్ రే భార్య తనూజా హత్య జరిగిన నివాసాన్ని పరిశీలిస్తున్న డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.వి ఆనంద్. శాంతి భద్రతల డిజిపి మహేష్ ఎం భగవత్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసి.సజ్జనార్ డిజిపి వెంట ఉన్నారు.హత్య జరిగిన విధానంపై రాష్ట్ర డిజిపి నేరుగా విచారిస్తుండడం విచారణ కోణాన్ని మరింతగా బలం చేకూర్చే విధంగా ఉంది.హత్య జరిగిన కారణాలపై ఉన్నతాధికారుల సమక్షంలో విచారణ చేస్తుండడం హత్య జరిగిన విధానాన్ని పూర్తి ఆధారాలతో ప్రజలకు తెలియజేయడం కోసమేనని విశ్వసించనైనది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి కేయూ

### స్కిల్‌డిజైర్ అవగాహన ఒప్పందం





**కేయూ క్యాంపస్ / జై భీమ్ న్యూస్ :**

కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా ఫిబ్రవరి 2026లో స్కిల్‌డిజైర్ సంస్థతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి తెలిపారు. శుక్రవారం విశ్వవిద్యాలయ సెనేట్ హాల్‌లో అధ్యాపకులు, డీన్లు , కళాశాల ప్రిన్సిపాల్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు నైపుణ్యాధారిత శిక్షణ కార్యక్రమాలు అందించనున్నట్లు వెల్లడించారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఫుల్ స్టాక్ జావా, డేటా సైన్స్, డిజిటల్ మార్కెటింగ్ వంటి కోర్సులతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అదనంగా ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్‌తో పాటు టల్లి, మెడికల్ కోడింగ్, క్వాంటిటీ సర్వేయింగ్ వంటి వృత్తి నైపుణ్య కోర్సులను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రాక్టికల్ నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఉపాధి అవకాశాలను విస్తరించడంలో దోహదపడతాయని ఆయన అన్నారు. మే 8న నిర్వహించిన సమావేశంలో స్కిల్‌డిజైర్ డైరెక్టర్ ముప్పల శ్రీకాంత్ కార్యక్రమాలకు సంబంధించిన ప్రెజెంటేషన్‌ను అందించారు. రాబోయే సెమిస్టర్ నుంచి ఈ కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు.

# నిబద్ధతతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### శాఖ ప్రతిష్ట పెరిగేలా అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్, 8 మే 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**


ప్రజలకు నిబద్ధతతో సేవలందిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. శాయంపేట నూతన సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సుధాకర్ రెడ్డి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ రెడ్డికి సీపీ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు పని చేయాలని, ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. దిగువ స్థాయి అధికారులు, సిబ్బంది పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని తెలిపారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల భద్రత అంశాల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. శాఖ ప్రతిష్ట పెరిగేలా ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణతో, పారదర్శకంగా పనిచేయాలని సీపీ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సేవా భావంతో విధులు నిర్వహిస్తే పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని అన్నారు. నూతన సీఐ సుధాకర్ రెడ్డి తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు.

# తమిళనాడు రాజ"కీయం"

మొదటి పేజీ తరువాయి

కుట్రలు జరుగుతుండగా తమిళనాడులోని ప్రతిపక్ష పార్టీలు టీవీకే పార్టీ అధికారం చేపట్టకుండా అనేక రాజకీయాలకు పాల్పడుతున్నారని తెలిపారు.ఏకంగా రాష్ట్ర గవర్నర్తో టీవీకే పార్టీ అధికార కార్యక్రమాలను ఎప్పటికప్పుడు విశ్లేషణ పూర్వకంగా ప్రభుత్వ అధికారులతో పార్టీ అధినేతపై ఒత్తిడికి పాల్పడుతున్నారని ఇదంతా రాజకీయ కుట్ర కోణంలో భాగమేన్నారు.రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేక కేంద్ర ప్రభుత్వంతో సయోధ్య కుదురుచుకున్న ప్రతిపక్ష పార్టీలు విజయ్ అధికారం చేపట్టకుండా అడ్డుపడుతున్నారని పూర్తిగా నిలదీశారు.ప్రజలు ఆశీర్వదించి అధికారం ఇచ్చినప్పుడు ప్రతిపక్షాలు గౌరవించాల్సింది పోయి అధికారం చేపడుతున్న సమయంలో రాజకీయాలకు పాల్పడడం ప్రతిపక్షాల హోదాకు ఎట్టి పరిస్థితిలో తగదన్నారు.నూతనంగా పార్టీ ఏర్పాటు చేసుకొని రాజకీయాల్లో నిలదొక్కుకోవడం మామూలు విషయం ఏమీ కాదని తెలిసినప్పటికిని రాజకీయ పార్టీ ఏర్పాటు చేసుకోవడం కాకుండా అధికారికంగా గెలిచిన పార్టీని అనేక రకాలుగా ఇబ్బందుల పాలు చేయడం కర్ణాటక రాజకీయాలకు ఏమాత్రం సరితూగదన్నారు.టీవీకే పార్టీ అధికారాన్ని చేపట్టడం కోసం స్వల్ప సీట్ల ఆదిత్యాన్ని బలనిరూపణ కోసం సహాయం పొందుకోవాల్సి ఉంటుండగా ఇప్పటికే జాతీయ కాంగ్రెస్ పార్టీ వాళ్ళకున్నటువంటి ఐదు సీట్లను డీవీకే పార్టీకి సహకరిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించి కృతజ్ఞతలు చాటుకోగా టీవీకే పార్టీ గెలుపులో భాగంగా కర్ణాటక రాష్ట్రంలో మత రాజకీయాలకు ఏమాత్రం అవకాశం లేకుండా ప్రజా సంక్షేమాలను బలపరచడం కోసమే రాజకీయాలు చేస్తామని పార్టీ అధినేత విజయ్ జోసెఫ్ ప్రకటించిన తీరును అభినందించిన జాతీయ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పరస్పర ఒప్పందాలతో మతపరమైన రాజకీయాలకు అవకాశం కల్పించకుండా స్వచ్ఛమైన సంపూర్ణమైన స్వేచ్ఛాయుతమైన రాజకీయాలను కర్ణాటకలో పెంపొందించాలని పూనుకున్నట్లుగా రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలతో కూడిన వాతావరణాలు తెలియజేస్తున్నాయన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఏకం కావడం అనేది దేశ చరిత్రలో ఎక్కడ చూసి ఉండప్పటికీ టీవీకే పార్టీ అధికారాన్ని అంగీకరించని ప్రతిపక్షాలు రాజకీయ స్పృహని కోల్పోయి రాజకీయాలు ఆడుతున్నారని మండిపడ్డారు.బలనిరూపణను నిరూపించుకోవడం కోసం అవకాశం కల్పించాల్సిన రాష్ట్ర గవర్నర్ కేంద్ర ప్రభుత్వం ఆలోచనలను కేంద్ర ప్రభుత్వం సూచనలను కర్ణాటకలో అమలుపరిచే ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తీవ్రమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు అందులో భాగంగానే ప్రతిపక్షాలు ఆడిస్తున్న రాజకీయాల్లో టీవీకే పార్టీని పార్టీ అధినేతను ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులచే ఇబ్బందులకు గురి చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.ఏ రాజకీయ పార్టీ కైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం కోసం రాజ్యాంగబద్ధంగా బలనిరూపణకు అవకాశాలు కల్పిస్తారని అలాంటివి టీవీకే పార్టీ విషయంలో ఆలస్యం జరుపుతుండడం కేవలం పార్టీ అధినేత నిజాయితీని రాష్ట్రంలో కొనసాగినివ్వకుండా చేస్తున్న ప్రయత్నంలో భాగమేనన్నారు.రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేయడం కోసం టీవీకే పార్టీకి తక్షణమే బలనిరూపునకు అవకాశం కల్పించి రాష్ట్ర గవర్నర్ నిజాయితీని చాటుకోవాలని పిలుపునిచ్చారు.ఒక పార్టీ అధికారికంగా పై స్థాయిలో సీట్లు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి కావలసిన సంఖ్యాబలంతో ముందుకు నడుస్తున్నప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేయకుండా అడ్డుపడడం రాజ్యాంగ విరుద్ధమని తెలిసినప్పటికీ ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ మూకుమ్మడిగా టీవీకే పార్టీ అధికార సంఖ్యను తగ్గించడం కోసం తీవ్రంగా రాజకీయాలు ఆడుతున్నట్టుగా కనిపిస్తుందన్నారు.రాష్ట్ర ప్రయోజనాల సౌలభ్యం కోసం మాత్రమే రాజకీయాలు చేయాల్సిన సీనియర్ రాజకీయ నేతలు అధికారికంగా గెలిచిన పార్టీని అడ్డంకులు పెడుతూ ఇరకాటంలో పడేయాలని చూడడం రాజకీయ క్రమశిక్షణకు ఏమాత్రం తగదన్నారు.ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే రాజకీయాలను ఇంతలా ప్రభావితం చేసుకుంటూ అధికారికంగా ప్రజాతీర్పులో ఓటమిపాలైనప్పటికీ అడ్డుదారిలో అధికారం సంపాదించుకోవాలని చూస్తుండడం రాష్ట్ర రాజకీయాలకు ఏమాత్రం సరైనది కాదన్నారు.మరోవైపు ప్రజలకు అందాల్సిన సంక్షేమాలు అందనివ్వకుండా ప్రజాభివృద్ధిని అడ్డుపడడం కూడా ప్రతిపక్షాలకు తగదన్నారు.నిజాయితీ కలిగిన రాజకీయాలను పెంపొందించడానికి ప్రజలపై కృతజ్ఞతా భావాన్ని చాటుకోవాల్సింది పోయి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు పరచడం కోసం అందరం ఏకమై టీవీకే పార్టీని పార్టీ అధినేతను తీవ్రమైన ఇబ్బందులలో పడవేయడానికి ప్రయత్నాలు చేయడం ఏదైతే ఉందో తక్షణమే మానుకోవాలని ప్రభుత్వ ఏర్పాటుకు సంపూర్తిగా సహకరించి రాజకీయంపై వాళ్లకున్న నిజాయితీని చాటుకోవాలని సూచించారు.ప్రజాభిమానాన్ని మరింతగా కోల్పోక ముందుకే ప్రతిపక్ష రాజకీయ నేతలు మేలుకోవాలని సూచించారు.ప్రజలను ఇబ్బంది పెట్టడం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకుండా అడ్డుపడడం రాజకీయ దుర్బుద్ధి లాంటిదని అలాంటి రాజకీయాలకు పాల్పడిన రాజకీయ నేతలు చరిత్రలో నిజాయితీ కలిగిన రాజకీయ నేతలుగా నిల్వలేరనేది గుర్తించాలని చెప్పారు.ప్రజల భావాలను పక్కదారి పట్టిస్తూ రాష్ట్ర రాజకీయాలను ఇతర రాష్ట్ర రాజకీయాల వలె ప్రభావితం చేయాలనుకోవడం నూతన పార్టీ అధికారంలో పాలించబోయే నిర్ణయాలకు ప్రజా సంక్షేమలకు పూర్తి ఆటంకాలను అవరోధాలను కలిగించిన వాళ్ళు అవుతారన్నారు.ప్రజల మేలు కోరుకునే వాళ్ళు అయితే ఇంతకాలం ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు ఏ విధమైనటువంటి సేవలు అందించారో అదే రకమైన సేవలు అందించడానికి విజయ్ జోసెఫ్ లాంటి యువనేతకు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని బలపరిచి కట్టుబడి ఉండాలని ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వ ఏర్పాటులో రాజకీయాలకు పాల్పడడం ఇకనైనా మానాలని తెలిపారు.దేశం మొత్తం ఒక్కసారిగా కర్ణాటక రాజకీయాల వైపు చూస్తుందని గతంలో మద్యస్థంగా ప్రభుత్వాలను కూలదోసిన విధానాలను క్రమశిక్షణతో కూడిన రాజకీయాలను అవలంబించకూడదని మంచి పేరు కలిగిన కర్ణాటక రాజకీయాలను దారి తప్పించకూడదని మరొక్కసారి గుర్తు చేశారు.కర్ణాటక రాష్ట్ర ప్రజలకు మనమిచ్చే గౌరవ గుర్తింపులో భాగంగా ప్రజలు బలపరిచి ప్రజలు ఎన్నుకున్న ప్రజలు గెలిపించుకొని ప్రజల నమ్మకాన్ని ప్రజల విశ్వాసాన్ని కనపరిచిన పార్టీకి మాత్రమే అధికారం హోదా దక్కే విధంగా సహకరించాలని చాటిచెప్పారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి



### కనుల పండుగగా జరిగిన వివాహ వేడుకల్లో వధూవరులకు దీవెనలు ఇచ్చారు

### వధువు అలేఖ్య వరుడు వంశీని దీవించారు

**రాయపర్తి(జై భీమ్ న్యూస్)**

రాయపర్తి మండలం తిరుమలయపల్లి గ్రామంలో జరిగిన ముద్రబోయిన వెంకన్న కుమారుడి వివాహ మహోత్సవం కనుల పండువగా,బంధుమిత్రుల సందడి మధ్య అత్యంత వైభవంగా జరిగింది. సంప్రదాయ శోభతో అలంకరించిన కళ్యాణ మండపం,మంగళ వాయిద్యాల నడుమ జరిగిన పెళ్లి వేడుక ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఈ శుభ వేడుకకు హాజరైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వధూవరులతో కలిసి ఆత్మీయంగా గడిపిన ఆమె, వారి దాంపత్య జీవితం ఆనందం, ప్రేమ, ఐశ్వర్యాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. పెళ్లి వేడుకలో కుటుంబ సభ్యుల ఆనందం, బంధువుల ఆత్మీయత, గ్రామ ప్రజల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు. తిరుమలయపల్లి గ్రామం మొత్తం పెళ్లి సంబరాలతో పండుగ వాతావరణాన్ని తలపించింది.

# తలసేమియా వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెరగాలి

### స్వచ్ఛంద రక్తదానం అవసరం : అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్‌మోహన్‌రావు





**హన్మకొండ, 8 మే 2026(జై భీమ్ న్యూస్)**

తలసేమియా వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు స్వచ్ఛంద రక్తదానంపై చైతన్యం కల్పించాలని హనుమకొండ అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్‌మోహన్‌రావు సూచించారు. ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హనుమకొండ ఆవరణలో బ్లడ్ బ్యాంక్, పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం, తెలంగాణ డయాగ్నొస్టిక్స్ హబ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, నర్సింగ్ శిక్షణార్థులతో నిర్వహించిన అవగాహన ర్యాలీని డాక్టర్ మదన్‌మోహన్‌రావు ప్రారంభించారు. అనంతరం ప్రధాన రోడ్డుపై మానవహారం నిర్వహించి తలసేమియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా అనేది వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి అని, వ్యాధిగ్రస్తులైన తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమించే అవకాశం ఉంటుందని తెలిపారు. వివాహానికి ముందు భార్యాభర్తలు రక్త పరీక్షలు చేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో పిల్లలకు ఈ వ్యాధి వచ్చే అవకాశాలను గుర్తించవచ్చన్నారు. గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తలసేమియా బాధితులకు తరచూ రక్త మార్పిడి అవసరమవుతుందని, అందువల్ల స్వచ్ఛంద రక్తదానంపై ప్రజల్లో చైతన్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. జన్యు సంబంధిత పరీక్షల ప్రాధాన్యంపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ నిఖిల, మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా అఫ్రోజ్ మాట్లాడుతూ తలసేమియా లక్షణాలు, నిర్ధారణకు చేయాల్సిన పరీక్షల గురించి ఆరోగ్య సిబ్బందికి, ప్రజలకు వివరించారు. ఈ వ్యాధి ఉన్నవారిలో రక్తహీనత, త్వరగా అలసిపోవడం, ఎదుగుదల లోపాలు కనిపిస్తాయని తెలిపారు. అనంతరం ప్రసూతి ఆసుపత్రికి పరీక్షల కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలకు తలసేమియా, సికిల్ సెల్, హిమోఫిలియా వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా, బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ నిఖిల, వైద్యాధికారి డాక్టర్ అనిల్, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎల్. చంద్రశేఖర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీమతి ప్రేమలత, పీహెచ్ఎన్ శ్రీమతి రామేశ్వరి, హెచ్ఈఓ పి. విప్లవ్ కుమార్, పద్మజ, జ్యోతి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి





### వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ / జై భీమ్ న్యూస్ :**

ఉద్యోగంలో స్థాయి పెరిగిన కొద్దీ బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల ఏఎస్సై స్థాయి నుంచి సబ్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన 25 మంది అధికారులు పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన ఎస్.ఐ భుజాలపై నక్షత్ర చిన్నహాలను అలంకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పదోన్నతులు కేవలం హోదా పెరుగుదల మాత్రమే కాకుండా ప్రజల పట్ల మరింత బాధ్యతతో పనిచేసే అవకాశం అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సానుభూతితో వినడం, చట్టపరంగా వేగవంతమైన చర్యలు తీసుకోవడం, పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ విధానాన్ని అవలంబిస్తూ, బాధితులకు తక్షణ సహాయం అందించాలన్నారు. కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి అధికారి కీలక పాత్ర పోషించాలని, విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు. నూతనంగా పదోన్నతి పొందిన అధికారులు తమపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సీపీ తెలిపారు.

# మెగా జాబ్ మేళాలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





### యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
### నిత్య విద్యార్థిగా ఉంటేనే జీవితంలో మరింత ఎదుగుదల
### రాయిని పదును పెడితేనే డైమండ్ అవుతుంది
### యువతకు ఫిజికల్ హెల్త్‌తో పాటు మెంటల్ హెల్త్ కూడా ముఖ్యం
### మెడిటేషన్‌తో మానసిక ప్రశాంతత సాధించాలని సూచన

**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాలో రాష్ట్ర పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో ఏర్పాటు చేసిన 72 ప్రముఖ కంపెనీల స్టాల్స్ ను ఎంపీ సందర్శించారు. వివిధ విభాగాల్లో ఖాళీల భర్తీకి ముందుకు రావడం సంతోషకర విషయమన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ రంగంలో గడ్డుకాలం నడుస్తోందన్నారు. టాలెంట్, హార్డ్‌వర్క్ ఉన్నప్పటికీ అనేక దేశాల్లో ఉద్యోగ భద్రత సవాల్‌గా మారిందని పేర్కొన్నారు. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం ఉదయం లేచేసరికి ఉద్యోగం కోల్పోయామని తెలిసే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ఇలాంటి సమయంలో యువత నిరాశ చెందకుండా నిరంతరం తమ నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. తాను కూడా ప్రైవేట్ రంగంలో డాక్టర్‌గా పనిచేసి, అనంతరం ప్రభుత్వ ఉద్యోగం సాధించి, ప్రస్తుతం ప్రజాప్రతినిధిగా సేవలందిస్తున్నానని తెలిపారు..ఎంబీబీఎస్ చదివిన కారణంగా పార్లమెంటులో ప్రవేశపెట్టే బిల్లులు, దేశవ్యాప్తంగా అమలు చేసే విధానాలపై లోతైన అవగాహన ఏర్పడిందన్నారు. ఒక బిల్లును ప్రవేశపెట్టే ముందు అనేక కోణాల్లో చదివి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు. విద్యార్థి దశ ముగిసిన తర్వాత కూడా ప్రతి ఒక్కరూ "నిత్య విద్యార్థి"గా ఉండాలని, నిరంతరం చదువుకుంటూ కొత్త విషయాలు నేర్చుకుంటూ ఉంటేనే జీవితంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోగలరని అన్నారు. ఉద్యోగం వచ్చిన తర్వాత కూడా ఎదుగుదల కోసం చదువు ఆగకూడదని, "రాయిని పదును పెడితేనే డైమండ్ అవుతుంది" అంటూ యువతలో ఆత్మవిశ్వాసం నింపారు. ప్రస్తుతం యువతకు ఫిజికల్ హెల్త్‌తో పాటు మెంటల్ హెల్త్ కూడా ఎంతో ముఖ్యమని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. "ప్రపంచంతో యుద్ధం చేస్తే అలెగ్జాండర్.. నీతో నువ్వు యుద్ధం చేస్తే బుద్ధుడు" అనే వ్యాఖ్యను ఉదహరిస్తూ మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతిరోజూ మెడిటేషన్, పాజిటివ్ థింకింగ్ అలవాటు చేసుకుంటే మానసికంగా దృఢంగా మారి భవిష్యత్తులో విజయాలు సాధించగలరని తెలిపారు. జీవితం చాలా చిన్నదని, కానీ ప్రయత్నం మాత్రం ఎప్పటికీ ఆగకూడదన్నారు. ఒక ఉద్యోగం రాకపోతే మరో అవకాశానికి సిద్ధంగా ఉండే ధైర్యం యువతలో ఉండాలని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్టార్టప్స్, వ్యాపారాలు, ప్రైవేట్ రంగం, ఇతర ఉపాధి అవకాశాల వైపు కూడా యువత ఆలోచించాలని సూచించారు. జాబ్ మేళాకు హాజరైన ప్రతి యువకుడికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, తమ లక్ష్యాలను సాధించే దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఎంపీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్ ఆచార్య కె. వెంకటనారాయణ కు ఘన సన్మానం

**కేయూ క్యాంపస్ / జై భీమ్ న్యూస్ :**





కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత అధ్యాపకుల సంఘం (కేయూఆర్టీఏ) కార్యవర్గ సభ్యులు, తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్‌గా నియమితులైన ఆచార్య కె. వెంకటనారాయణ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత అధ్యాపకుల తరపున ఆచార్య వెంకటనారాయణ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేసి, ఆయన నూతన బాధ్యతల్లో విశేష విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కేయూఆర్టీఏ అధ్యక్షులు ఆచార్య ఎ. సదానందం మాట్లాడుతూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మారుతున్న ఉపాధి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ స్థాయిలలో ఇంగ్లీష్ మాధ్యమ పాఠ్యపుస్తకాల ప్రచురణకు తెలంగాణ తెలుగు అకాడమీ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆచార్య వెంకటనారాయణ ను కోరారు. ఆచార్య వెంకటనారాయణ నాయకత్వంలో తెలంగాణ తెలుగు అకాడమీ విద్యా, సాహిత్య రంగాలలో మరింత విశిష్ట కృషి చేసి అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకాన్ని కేయూ ఆర్టీఏ కార్యవర్గ సభ్యులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య వి. రవీందర్, ఆచార్య చి. సమ్మయ్య, ఆచార్య ఈ. రామిరెడ్డి, ఆచార్య జి. వీరన్న, ఆచార్య కే. సుధాకర్, ఆచార్య ఎం. సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను కష్టపెడితే సహించేది లేదు

### రైతు కష్టాల్లో మనందరం పాలిభాగస్తులంకావాలి
### రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు
### రైతుల పక్షాన నిలిచిన రాయపర్తి ఎస్సై రాజేందర్
### రైతుల ఇబ్బందుల పట్ల స్పందించిన ఎస్సై రాజేందర్ తీరు అభినందనీయం




**రాయపర్తి(జై భీమ్ న్యూస్)**

మానవత్వానికి నిదర్శనం రాయపర్తి ఎస్సై రాజేందర్ రైతుల పక్షాన నిలిచిన తీరు రాయపర్తి మండలంలో అద్భుతమైన చర్చానియంశంగా మారింది.రాయపర్తి పోలీస్ స్టేషన్ కు కష్టాలు పంచుకోవాలని వచ్చిన రైతులను ఆప్యాయంగా పలకరించి మనస్ఫూర్తిగా వాళ్ల సమస్యను విని నేరుగా అధికారులతో మాట్లాడిన తీరు ఎస్సై రాజేందర్ కు రైతులపై ఉన్న ప్రేమానురాగాలని తెలియజేస్తుంది.వివరాలను పరిశీలించగా శుక్రవారం రాత్రి వేళలో రైతులకు సంబంధించిన మక్కలు కొనడం లేదని ఆవేదనతో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన రైతుల సమస్యలను రాయపర్తి ఎస్ఐ రాజేందర్ ఓపికగా విన్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి టోకెన్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతుల కష్టాలను తీర్చడం కోసం ఎంతటి స్థాయికైనా నేరుగా వచ్చి రైతుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో రైతుల్లో ఎక్కడలేని ఆనందం వెల్లువెరిసింది.రైతుల ముందే నేరుగా అధికారులతో మాట్లాడడం రైతులకు ఎక్కడలేని మనోధైర్యాన్ని చేకూర్చింది. "రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదు.. మీ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుంది" అంటూ రైతులకు ధైర్యం చెప్పారు. అలాగే భవిష్యత్తులో కూడా ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా నాకు ఫోన్ చేయండి అంటూ రైతులకు భరోసా కల్పించారు. ఎస్ఐ రాజేందర్ స్పందనతో సంతోషం వ్యక్తం చేసిన రైతులు పోలీస్ స్టేషన్ నుంచి ఆనందంగా వెళ్లారు. రైతుల సమస్యలపై వెంటనే స్పందించిన రాయపర్తి ఎస్ఐ రాజేందర్‌పై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# కేయూ కాంట్రాక్ట్ అధ్యాపక సంఘం ఎన్నికలు నిర్వహించండి

### విసికి వినతి పత్రం ఇచ్చిన కేయూ కాంట్రాక్ట్ అధ్యాపకులు



**కేయూ క్యాంపస్ / జై భీమ్ న్యూస్ న్యూస్ :**

నేడు కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కె ప్రతాపరెడ్డి గారికి కాకతీయ యూనివర్సిటీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు కలిసి తమ సంఘానికి ఎన్నికల నిర్వహించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. యూనివర్సిటీ అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అసోసియేషన్ కు ఐదేళ్లుగా ఎన్నికలు నిర్వహించలేదని కావున ఎన్నికలు నిర్వహణకి అడ్మినిస్ట్రేషన్ సహకరించాలని కోరగా వి.సీ గారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.. పీ కరుణాకర్ రావు, డా. రంగారెడ్డి, డా. సాదు రాజేష్, డా. ఫిరోజ్ పాషా, డా. బి సతీష్, డా. బిక్షపతి, డా. రవీందర్, డా. చంద్రశేఖర్, డా. నాగయ్య డా. శ్రీనివాస్, డా. సుచరిత పాల్, డా. శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**కాశిబుగ్గ / జై భీమ్ న్యూస్ :**






వరంగల్ కాశిబుగ్గ లోని వివేకానంద కాలనీకి చెందిన అర్సం రజిత–రాజు కు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో తమ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు. జరిగిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ పాల్గొని గృహప్రవేశం చేసి కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని మంత్రి సురేఖ తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తామని తెలిపారు. పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సురేఖ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల కల నెరవేరుతుందని, ఇలాంటి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# “ఒక మంచి లైబ్రరీ అసిస్టెంట్ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు నిశ్శబ్ద రూపకర్త”

**కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం**




**కేయూ క్యాంపస్ / జై భీమ్ న్యూస్ :**

విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగ సెమినార్ హాల్‌లో, లైబ్రరీ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ బి. రాధికా రాణి అధ్యక్షతన నిర్వహించిన ఐదు రోజుల “ ఇన్ఫ్లిబ్నెట్ రీజినల్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఆన్ లైబ్రరీ ఆటోమేషన్” ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజ్ఞాన వారధులుగా నిలిచే లైబ్రరీ అసిస్టెంట్లు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నూతన టూల్స్, టెక్నిక్స్‌పై పట్టు సాధించాలని సూచించారు. విశ్వవిద్యాలయ గ్రంథాలయాలు పెద్ద స్థాయి పరిశోధనలకు నాంది పలుకుతాయని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఓ యు ఆచార్య సుదర్శన్ రావు మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు మానవ మేధస్సుకు సహాయకారిగా ఉంటుందని, కానీ దానిని పూర్తిగా భర్తీ చేయలేదని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న సబ్జెక్టులపై నైపుణ్యం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శిక్షణ కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ రమ మాట్లాడుతూ, కంప్యూటర్ ఆధారిత ఆటోమేషన్ వల్ల పనులు సులభతరం కావడంతో పాటు సమయం ఆదా అవుతుందని, కచ్చితత్వం పెరుగుతుందని తెలిపారు. పుస్తకాల కొనుగోళు ,, సమాచార నిర్వహణ, ఆన్‌లైన్ వేదికల వినియోగం మరింత సమర్థవంతంగా సాగేందుకు ఆటోమేషన్ దోహదపడుతుందని వివరించారు. లైబ్రరీ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ బి. రాధికా రాణి తన నివేదికలో మాట్లాడుతూ, ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ద్వారా పాల్గొనేవారికి నూతన టూల్స్‌పై అవగాహన కల్పించామని తెలిపారు. అవగాహన ఒప్పందాల ద్వారా సేవల నాణ్యత మరింత పెరుగుతుందని, లైబ్రరీ ఆటోమేషన్‌లో ఇది మరో ముందడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రాంతీయ స్థాయిలో ఇలాంటి వర్క్‌షాప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

## కేయూ హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్ విభాగాధిపతిగా ఆచార్య టి. మనోహర్ నియామకం



**కేయూ క్యాంపస్ / జై భీమ్ న్యూస్ :**

కాకతీయ విశ్వవిద్యాలయం హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్ విభాగాధిపతిగా ఆచార్య టి. మనోహర్‌ను నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం రెండేళ్ల కాలపరిమితికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా ఆ ఉత్తర్వులను ఆచార్య టి. మనోహర్ స్వీకరించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య టి. మనోహర్‌ను అభినందించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్ విభాగ అభివృద్ధికి ఆయన సేవలు మరింత ఉపయోగపడతాయని విశ్వవిద్యాలయ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

## చెరువుల సంరక్షణతో మత్స్య ఉత్పత్తి పెంపు సాధ్యం

**మత్స్యకారులకు జిల్లా స్థాయి అవగాహన సదస్సులో కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ సూచనలు**





**హన్మకొండ, 8 మే 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న “రైతు వారం” ఐదవ రోజు సందర్భంగా మత్స్య శాఖ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మత్స్య అవగాహన సదస్సు శుక్రవారం హనుమకొండ రెడ్డికాలనీలోని పద్మశాలి భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ముఖ్య అతిథిగా హాజరై మత్స్య ఉత్పత్తి పెంపు, చేపల వ్యాధుల నివారణ, చెరువుల సంరక్షణపై మత్స్యకారులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి మత్స్య సంపద కీలకమని పేర్కొన్నారు. చెరువుల పరిశుభ్రత, నీటి నాణ్యత పరిరక్షణ, కలుపు మొక్కల నివారణ వంటి చర్యలు సమర్థవంతంగా అమలు చేస్తే చేపల ఉత్పత్తి పెరిగి మత్స్యకారులకు అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. చేపల వ్యాధుల నియంత్రణకు శాస్త్రీయ పద్ధతులు అనుసరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లా మత్స్యశాఖ అధికారి పి. శ్రీపతి మాట్లాడుతూ ఆధునిక మత్స్య సాగు పద్ధతులు, చెరువుల నిర్వహణ, చేపల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ వ్యవసాయ శాఖ స్పెషల్ ఆఫీసర్ నీలం పుష్పరాణి, మమునూర్ కేవీకే శాస్త్రవేత్త డా. గణేష్ (ఆక్వాకల్చర్), ఎఫ్‌డీఓ (రిటైర్డ్) ఎస్. వేణుగోపాల్, డీఎఫ్‌సీఎస్ హనుమకొండ బుస్స మల్లేశం తదితరులు చేపల ఉత్పత్తి పెంపు, వ్యాధుల నివారణ, సాంకేతిక పద్ధతుల వినియోగంపై మత్స్యకారులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సుకు సంబంధిత శాఖల అధికారులు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మత్స్యకారులు హాజరయ్యారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఐఏఎస్ అధికారి కాత్యాయని

**వరంగల్, 8 మే 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజావాణి నోడల్ అధికారి, ఫైనాన్స్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి పి. కాత్యాయని, ఐఏఎస్ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన కాత్యాయనికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ మహామండపంలో ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అర్చకులు మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పర్యవేక్షకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జనగణన-2027 విజయవంతానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**ప్రచార వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**



**హన్మకొండ, 8 మే 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ కలెక్టరేట్ ప్రాంగణంలో జనగణన-2027 అవగాహన ప్రచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ప్రజల్లో జనగణనపై అవగాహన పెంపొందించి, ప్రతి కుటుంబం ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తూ ఈ జాతీయ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జనగణన ద్వారా దేశ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనకు కీలకమైన సమాచారం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఎటువంటి అపోహలు లేకుండా ఎన్యుమరేటర్లకు సహకరించాలని, అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించేందుకు ఈ ప్రచార వాహనం ద్వారా జనగణన ప్రాముఖ్యతను ప్రజలకు చేరవేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి డీఆర్‌డీఓ మేన శ్రీను, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐ హనుమకొండలో అడ్మిషన్ల సందడి

**డ్రోన్ టెక్నీషియన్, ఐఓటీ వంటి ఆధునిక కోర్సులతో యువతకు నూతన అవకాశాలు**

**హన్మకొండ, 8 మే 2026(జై భీమ్ న్యూస్)**




ప్రభుత్వ ఉపాధి కల్పన శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ హనుమకొండలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను మొదటి దశ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రభుత్వ ఐటీఐ హనుమకొండ ప్రిన్సిపల్ జి. సక్రు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది సంప్రదాయ కోర్సులతో పాటు ఆధునిక సాంకేతిక రంగాలకు సంబంధించిన పలు కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ మెకానిక్, రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషనింగ్, వెల్డర్ వంటి కోర్సులతో పాటు వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్--ఎఫ్‌ఈఎం, సీ.ఎన్.సీ మెషినింగ్ టెక్నీషియన్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ ట్రేడ్లలో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అలాగే కొత్తగా “డ్రోన్ టెక్నీషియన్” (6 నెలలు), “ఐఓటీ టెక్నీషియన్ -- స్మార్ట్ అగ్రికల్చర్” (1 సంవత్సరం) కోర్సులను ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. ప్రవేశాలకు 8వ తరగతి లేదా 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, 01-08-2026 నాటికి కనీసం 16 సంవత్సరాల వయస్సు ఉండాలని తెలిపారు. గరిష్ట వయోపరిమితి లేదన్నారు. అభ్యర్థులు అన్ని అసలు ధృవపత్రాలను స్కాన్ చేసి ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఒకే దరఖాస్తు ద్వారా రాష్ట్రంలోని ఏ ఐటీఐ/ఏటీసీకి అయినా వెబ్ ఆప్షన్ల ద్వారా ఎంపికయ్యే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ మే 14, 2026 నుండి జూన్ 8, 2026 వరకు కొనసాగుతుందని, దరఖాస్తు ఫీజు రూ.100గా నిర్ణయించినట్లు తెలిపారు. ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, ఈమెయిల్ ఐడీ తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. రిజర్వేషన్ నిబంధనల ప్రకారం వెబ్ ఆప్షన్ల ఆధారంగా సీట్లు కేటాయించబడతాయని, ఎంపికైన అభ్యర్థులకు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందజేయబడుతుందని పేర్కొన్నారు. దివ్యాంగులు, కుల ధృవీకరణ పత్రాలు తెలంగాణ ప్రభుత్వం జారీ చేసినవే ఉండాలని తెలిపారు. దరఖాస్తులో ఇచ్చిన మొబైల్ నంబర్‌ను కోర్సు పూర్తయ్యే వరకు మార్చకూడదని హెచ్చరించారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ జి. సక్రు కోరారు. మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ ఐటీఐ హనుమకొండను సంప్రదించాలని సూచించారు.

## బాల్య వివాహాలు జరిపించడం చట్టరీత్యా నేరం

**బాలల సంరక్షణ చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం : మంత్రి సీతక్క**



**ములుగు, 8 మే 2026(జై భీమ్ న్యూస్)**

బాల్య వివాహాలు జరిపించడం చట్టరీత్యా నేరమని, బాలల సంరక్షణ చట్టాలపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ--శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన గోడ పత్రికలు, కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారిణి ఈపీ ప్రేమలత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి సీతక్క గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమాజం సాంకేతికంగా ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ ఇప్పటికీ బాల్య వివాహాలు జరగడం బాధాకరమని అన్నారు. గతంలో సౌకర్యాలు లేకపోయినా తల్లిదండ్రులు తమ కుమార్తెలను చదివించారని, ప్రస్తుతం ప్రభుత్వాలు ఆడపిల్లల విద్యాభివృద్ధికి అనేక అవకాశాలు కల్పిస్తున్నప్పటికీ కొంతమంది చిన్న వయస్సులోనే వివాహాలు జరిపించడం సమాజ అభివృద్ధికి ఆటంకమని పేర్కొన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు బాల్య వివాహాలను అడ్డుకునే సమయంలో చట్టం తెలియదు అని పలువురు చెబుతున్నారని, కానీ చట్టాలపై అవగాహన కలిగి ప్రతి పని చట్టబద్ధంగా ఉండేలా చూసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని మంత్రి తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, ములుగు జిల్లాను బాలలకు స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిషేధం, బాలలపై లైంగిక వేధింపుల నిరోధం, చట్టబద్ధ దత్తత విధానాలు వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపు అవసరమన్నారు. చిన్నారులు ఆపదలో ఉన్నప్పుడు చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ సేవలను వినియోగించాలని సూచించారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా గోడపత్రికలు, కరపత్రాలు రూపొందించిన సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో వికాస్ మీనా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జీ, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే. ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం లిఫ్ట్ విధానం ఎంచుకోవడం వల్ల రాష్ట్రంపై భారం పడింది: జూపల్లి

**తుమ్మిడిహట్టి ద్వారా గ్రావిటీ ద్వారా నీరు అందించే అవకాశం ఉందన్న జూపల్లి**

**కొమురం భీం ఆసిఫాబాద్, జై భీమ్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న తెలంగాణ పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రధానంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన సాగునీటి విధానాలపై విమర్శలు గుప్పించారు. సహజసిద్ధమైన ప్రవాహం (గ్రావిటీ) ద్వారా నీటిని అందించే అవకాశమున్న తుమ్మిడిహట్టిని పక్కన పెట్టి, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా విద్యుత్ ఖర్చుతో కూడిన ‘లిఫ్ట్’ విధానాన్ని ఎంచుకోవడం వల్ల రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడిందని ఆయన మండిపడ్డారు. 2008లో వైఎస్సీ హయాంలో 16 లక్షల ఎకరాల లక్ష్యంతో ప్రారంభమైన ఈ ప్రాజెక్టును కాళేశ్వరం పేరుతో రీ-డిజైన్ చేయడం వల్ల సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి ప్రాంతాల రైతులకు అన్యాయం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడంతో ప్రస్తుతం ఆ ప్రాజెక్టు నిరుపయోగంగా మారిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తుమ్మిడిహట్టిని పూర్తి చేయడానికి సిద్ధంగా ఉందని జూపల్లి స్పష్టం చేశారు. 150 మీటర్ల బరాజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నం చేస్తామని, దీనివల్ల పొరుగు రాష్ట్రంలో ముంపు సమస్య ఉండదని ఆయన వివరించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు

**ఇద్దరికి జైలు శిక్ష.. ఎనిమిది మంది మైనర్లను బాలల పరిశీలన గృహానికి పంపిన ట్రాఫిక్ పోలీసులు**


**కాజీపేట, 8 మే 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కాజిపేట ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. అదనపు డీసీపీ (ట్రాఫిక్ అండ్ లా అండ్ ఆర్డర్) రాయల ప్రభాకర్ రావు సూచనలు, ఏసీపీ ట్రాఫిక్ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మొత్తం తొమ్మిది మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిలో ఇద్దరు అధిక మోతాదులో మద్యం సేవించినట్లు గుర్తించిన పోలీసులు వారిని గౌరవ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో బైరి సంతోష్, రవిరాకుల విజయ్ కుమార్‌లకు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రాజశేఖర్ రెడ్డి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. అనంతరం వారిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు. అదేవిధంగా మైనర్లు వాహనాలు నడుపుతున్న ఘటనలపై కూడా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. మైనర్ డ్రైవింగ్ చేస్తున్న ఎనిమిది మంది బాలురను గుర్తించి వారిపై చార్జిషీట్లు నమోదు చేశారు. అనంతరం వారిని గౌరవ జువెనైల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, ఒక రోజు పాటు బాలల పరిశీలన గృహానికి పంపించారు. ఈ సందర్భంగా కాజిపేట ట్రాఫిక్ సీఐ పి. వెంకన్న మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై భవిష్యత్తులో మరింత కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే మైనర్లు, అలాగే వారికి వాహనాలు అప్పగించే పెద్దలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు.




# హనుమకొండ డీఆర్ఓగా కె. శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

**హన్మకొండ, 8 మే 2026(జై భీమ్ న్యూస్)**



కరీంనగర్ జిల్లా హౌసింగ్ శాఖలో ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కె. శ్రీనివాస్‌ను హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారిగా (డీఆర్ఓ) బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఉదయం హనుమకొండ కలెక్టరేట్‌లో ఆయన నూతన డీఆర్ఓగా అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కె. శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా పరిపాలన, రెవెన్యూ వ్యవహారాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచించారు. జిల్లా అభివృద్ధిలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, భూ సంబంధిత సమస్యల పరిష్కారం, ప్రజా సేవల నిర్వహణలో సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ పేర్కొన్నారు. డీఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లా అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.

# కాజీపేట ప్రజల సహకారం మరువలేనిది : సీఐ సుధాకర్ రెడ్డి

**కాజీపేట, 8 మే 2026(జై భీమ్ న్యూస్)**



కాజీపేట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా సుమారు 27 నెలల పాటు విధులు నిర్వహించిన సుధాకర్ రెడ్డి బదిలీపై శాయంపేట సీఐగా వెళ్తున్న సందర్భంగా సహచర సిబ్బంది, ప్రజలు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాజీపేటలో తన విధి నిర్వహణలో తోటి సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, హోంగార్డులు ఎంతో సహకరించారని పేర్కొన్నారు. అలాగే ట్రాఫిక్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాసంఘాలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, మేధావులు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు అందరి సహకారం వల్లే తన సేవా ప్రయాణం విజయవంతమైందని అన్నారు. ప్రత్యేకంగా మీడియా ప్రతినిధుల పాత్రను ఆయన ప్రశంసించారు. తాను ఉద్యోగంలో చేరిన నాటి నుంచి ప్రతి సమస్యను తన దృష్టికి తీసుకువస్తూ, పరిష్కార మార్గాలను సూచిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా కీలక భాగస్వామిగా నిలిచిందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే అనేక మంచి కార్యక్రమాలు నిర్వహించడంలో మీడియా మిత్రులు తనకు అండగా నిలిచారని అన్నారు. కాజీపేట ప్రజలు, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు, సహచర ఉద్యోగుల సహకారం తన విజయానికి ప్రధాన కారణమని సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. తన విధి నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ అందరికీ నమస్కారాలు తెలిపారు.

# ఖచ్చితమైన జనగణనే దేశాభివృద్ధికి బలమైన పునాది

## జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో భారీ జనగణన అవగాహన ర్యాలీ





**హన్మకొండ, 8 మే 2026(జై భీమ్ న్యూస్)**

జనగణన-2027లో భాగంగా నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) ఆధ్వర్యంలో శుక్రవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ ముఖ్య అతిథులుగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన ఒక కీలక సాధనమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి వివరాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వనరుల పంపిణీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాల్లో సమగ్ర ప్రణాళికలు రూపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జనగణనలో ప్రజలు సరైన సమాచారం అందించడం ద్వారా ప్రభుత్వానికి వాస్తవ పరిస్థితులు తెలిసి ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధిలో జనగణన డేటా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. దేశ భవిష్యత్తును నిర్మించే ప్రక్రియలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, 2027 జనగణన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సెన్సస్ అవేర్‌నెస్ వాక్ వంటి కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం తీసుకువస్తాయని కొనియాడారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ జనగణన దేశాభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ప్రజల జీవన స్థితిగతులు, మౌలిక వసతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పనకు జనగణన ద్వారా సేకరించే సమాచారం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు ఎటువంటి అపోహలు లేకుండా ఎన్యుమరేటర్లకు సరైన సమాచారం అందించాలని కోరారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, మే 10వ తేదీ వరకు మొబైల్ ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ద్వారా కుటుంబ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. నమోదు పూర్తయిన తర్వాత యూనిక్ ఐడీ జనరేట్ అవుతుందని, ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడీ చూపిస్తే సరిపోతుందని వివరించారు. ఈ అవగాహన ర్యాలీ వరంగల్‌లోని ఎంజీఎం జంక్షన్ నుంచి ప్రారంభమై ములుగు రోడ్ జంక్షన్ మీదుగా హనుమకొండ వెయ్యిస్తంభాల గుడి వరకు కొనసాగింది. ర్యాలీ మొత్తం జనగణన ప్రాముఖ్యతను తెలియజేసే నినాదాలతో కోలాహలంగా సాగింది. ములుగు రోడ్ జంక్షన్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి "జనగణన--2027లో పాల్గొని దేశాభివృద్ధికి సహకరిద్దాం" అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ చంద్రశేఖర్, కార్పొరేషన్ విభాగాల అధికారులు, సిబ్బంది, మెప్మా సభ్యులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం

**అంతర్జాతీయ తలసీమియా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

హనుమకొండ రెడ్ క్రాస్ భవన్‌లో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం ? అంతర్జాతీయ తలసీమియా దినోత్సవ వేడుకలకు వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డా. కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు ఎంపీ ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను సందర్శించి అక్కడి వృద్ధులతో ముచ్చటిస్తూ, క్యారం బోర్డు ఆడి వారిలో ఉత్సాహం నింపారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ తలసీమియా వార్డును సందర్శించి చికిత్స పొందుతున్న చిన్నారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అంతర్జాతీయ తలసీమియా దినోత్సవం సందర్భంగా తలసీమియా బాధితులకు పండ్లు పంపిణీ చేసి, వారికి రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలను అభినందించారు. ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి డా. కడియం కావ్య పాలకవర్గ సభ్యులు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన 20 మంది కార్మికులకు కిచెన్ సెట్లు, బ్లాంకెట్లను డా. కడియం కావ్య పంపిణీ చేశారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య మాట్లాడుతూ, హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ రక్తకేంద్రం, తలసీమియా కేంద్రం, జనరిక్ మెడికల్ షాప్ నిర్వహణలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రెడ్ క్రాస్ సేవలు ఎల్లప్పుడూ ముందుంటాయని పేర్కొన్నారు. ప్రస్తుత వేసవి కాలంలో రక్తకేంద్రాల్లో రక్త కొరత అధికంగా ఉంటుందని, అదే సమయంలో అనేక మంది రోగులు నిరంతరం రక్తంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా తలసీమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న వారికి తరచూ రక్త మార్పిడి అవసరమవుతుందని, వారికి రక్తం కేవలం అవసరం మాత్రమే కాకుండా ప్రాణాధారమని అన్నారు. ఈ నేపథ్యంలో యువత, సేవా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు విస్తృతంగా రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్త కొరత లేకుండా చూడాలని పిలుపునిచ్చారు. రక్తదానంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హనుమకొండ రెడ్ క్రాస్ పాలకవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా తాను రెడ్ క్రాస్ సభ్యత్వం స్వీకరించి సంస్థ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యను రెడ్ క్రాస్ పాలకవర్గం రెడ్ క్రాస్ క్యాప్, శాలువా, షీల్డ్‌లతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బిళ్ల రమణా రెడ్డి, భూపాలపల్లి రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, డెమో అశోక్ రెడ్డి, మాతా శిశు సంక్షేమ ప్రోగ్రామ్ అధికారిణి డాక్టర్ రుబీనా అఫ్రోజ్, రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నాం : ఎమ్మెల్యే నాగరాజు**



**హనుమకొండ : (జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐనవోలు మండలానికి చెందిన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల లబ్ధిదారులకు,ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల కింద 48 మంది లబ్ధిదారులకు రూ.48,05,568 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అదేవిధంగా అనారోగ్య సమస్యలు, అత్యవసర వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 25 చెక్కులను, మొత్తం రూ.6,25,300 విలువైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలు ఆర్థిక భారంగా మారకుండా ఉండేందుకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. ఈ పథకాల ద్వారా వేలాది కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యక్ష ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. అలాగే సాధారణ కుటుంబాలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరంలా మారిందన్నారు. అత్యవసర వైద్య ఖర్చులు భరించలేని పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తోందని చెప్పారు. ప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం ఎల్లప్పుడూ భాగస్వామిగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, అర్హులైన వారందరికీ సకాలంలో ప్రయోజనాలు అందేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా పాలనలో పారదర్శకత, సేవాభావంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా సామాన్యుడి ఆయుధంగా Jai Bheem TV

# వివాదాల మధ్య అషు రెడ్డి ఎంగేజ్‌మెంట్... కాబోయే భర్త ఎవరు?

**కోట్లాది రూపాయల చీటింగ్ కేసులో చిక్కుకున్న అషు రెడ్డి**
**దర్యాప్తుపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన తెలంగాణ హైకోర్టు**
**న్యాయపరమైన చిక్కుల మధ్యే ఎంగేజ్‌మెంట్ అయినట్లు ప్రకటన**
**ఇది కేసు నుంచి దృష్టి మరల్చే ఎత్తుగడ అని నెటిజన్ల అనుమానం**
**అషు రెడ్డి వ్యవహారంపై సోషల్ మీడియాలో తీవ్ర చర్చ**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

సోషల్ మీడియా సంచలనం, బిగ్‌బాస్ బ్యూటీ అషు రెడ్డి (వెంకట అశ్విని రెడ్డి) వ్యవహారం నాటకీయ మలుపు తీసుకుంది. ఒకవైపు కోట్ల రూపాయల చీటింగ్ కేసులో తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగలగా, మరోవైపు ఎంగేజ్‌మెంట్ రింగ్ తో కూడిన ఫొటోలను ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేయడం సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళితే, లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న వై.వి. ధర్మేంద్ర అనే ఎన్నారై, తనను పెళ్లి పేరుతో అషు రెడ్డి మోసం చేసిందని హైదరాబాద్ సీసీఎస్‌లో ఫిర్యాదు చేశారు. 2018 నుంచి తన నుంచి సుమారు రూ.9.35 కోట్లు వసూలు చేసిందని ఆయన ఆరోపించారు. ఈ కేసులో అషు రెడ్డితో పాటు ఆమె తల్లిదండ్రులు, సోదరిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తును నిలిపివేయాలని, తమపై కఠిన చర్యలు తీసుకోకుండా చూడాలని కోరుతూ అషు రెడ్డి, ఆమె తల్లి హైకోర్టును ఆశ్రయించారు. అయితే, వారి అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. దర్యాప్తుపై స్టే ఇచ్చేందుకు నిరాకరించడంతో అషు రెడ్డికి న్యాయపరంగా ఇబ్బందులు పెరిగాయి. ఈ నేపథ్యంలోనే, అషు రెడ్డి సోషల్ మీడియాలో ఎంగేజ్ మెంట్ ఫొటోలను పంచుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు. తీవ్రమైన ఆరోపణలతో కేసు విచారణ జరుగుతున్న కీలక సమయంలో ఈ ఎంగేజ్‌మెంట్ వార్త బయటకు రావడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. ఈ కొత్త ట్విస్ట్‌తో అషు రెడ్డి వ్యవహారం మరింత ఉత్కంఠగా మారింది. ఇంతకీ అషు రెడ్డితో నిశ్చితార్థం జరుపుకున్న వ్యక్తి ఎవరంటూ సర్వత్రా ఆసక్తి మొదలైంది.

# సికింద్రాబాద్‌లో దారుణం..

**ప్రేమ వ్యవహారంలో ఇంజినీరింగ్ విద్యార్థి హత్య**
**యువతి బంధువుల దాడిలో ఇంజినీరింగ్ విద్యార్థి మృతి**
**హెచ్చరించినా వినలేదనే కక్షతో యువతి బంధువుల దాడి**
**యువకుడి మృతదేహంతో యువతి ఇంటి ముందు కుటుంబ సభ్యుల ఆందోళన**
**సికింద్రాబాద్‌లో ఉద్రిక్తత**
**రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని కేటీఆర్ విమర్శ**



**సికింద్రాబాద్, జై భీమ్ న్యూస్**

సికింద్రాబాద్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రేమ వ్యవహారం కారణంగా ఓ ఇంజినీరింగ్ విద్యార్థిని అత్యంత కిరాతకంగా హత్య చేశారు. హెచ్చరించినా తమ కుమార్తెతో లవ్ అఫైర్ కొనసాగిస్తున్నాడనే కోపంతో యువతి బంధువులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి ఈ హత్య జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జవహర్‌నగర్‌కు చెందిన యువన్ (23) ఒక ప్రైవేట్ కాలేజీలో ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అతనికి, సీతాఫల్‌మండికి చెందిన ఓ యువతికి నాలుగేళ్లుగా ప్రేమ వ్యవహారం ఉంది. ఈ విషయం తెలిసిన యువతి కుటుంబ సభ్యులు గతంలో యువన్‌ను హెచ్చరించారు. అయినప్పటికీ యువతి ఇంటికి సమీపంలోనే తన స్నేహితుడి ఇంట్లో ఉంటూ అతను ప్రేమ వ్యవహారం కొనసాగించాడు. ఈ క్రమంలో, యువన్ గురువారం రాత్రి యువతిని కలవడానికి ఆ ప్రాంతానికి వచ్చాడు. స్నేహితులతో కలిసి మొబైల్ ఫోన్‌లో క్రికెట్ మ్యాచ్ చూస్తుండగా యువతి బంధువులు అక్కడికి వచ్చి కత్తులతో దాడి చేశారు. సుమారు 17 సార్లు పొడవడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనతో సీతాఫల్‌మండిలో ఉద్రిక్తత నెలకొంది. శుక్రవారం యువన్ మృతదేహంతో అతని కుటుంబ సభ్యులు యువతి ఇంటి ముందు ఆందోళనకు దిగారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలిస్తున్నారు. ఈ హత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయని, వరుసగా జరుగుతున్న ఘోరమైన నేరాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. పోలీసు యంత్రాంగం బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టడంపై దృష్టి సారించడం వల్లే శాంతిభద్రతలు అదుపు తప్పుతున్నాయని ఆయన ఆరోపించారు.

# గుంటనక్క కమీషన్లు మింగేసింది..

**బీఆర్ఎస్‌పై కవిత తీవ్ర ఆరోపణలు**
**ప్రాజెక్టుల పేరుతో బీఆర్ఎస్ కమీషన్లు దండుకుందన్న కవిత**
**రూ.33 వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేదని ఆరోపణ**
**రేవంత్ ప్రభుత్వం కూడా బిల్లులు చెల్లించి కమీషన్లు తీసుకుందన్న టీఆర్ఎస్ చీఫ్**
**దసరాలోపు పనులు మొదలుపెట్టకపోతే పాదయాత్ర చేస్తానని హెచ్చరిక**
**అధికారంలోకి వస్తే 10 లక్షల ఎకరాలకు నీళ్లిస్తామని హామీ**



**రంగారెడ్డి, జై భీమ్ న్యూస్**

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయని, కమీషన్ల కోసం ప్రాజెక్టును బలిపెట్టాయని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా జిల్లేడ్-చౌదరిగూడలో శుక్రవారం నిర్వహించిన 'పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ'లో ఆమె మాట్లాడారు. ఆంధ్రోళ్లను తిట్టి ఓట్లు దండుకున్న బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడిందని విమర్శించారు. "ప్రాజెక్టు కోసం రూ.33 వేల కోట్లు ఖర్చు చేసినా కనీసం 33 ఎకరాలకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం నీరు అందించలేకపోయింది. ఓ గుంటనక్క కమీషన్ల కోసం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ప్రాజెక్టు డిజైన్ మార్చింది. జూరాల నుంచి శ్రీశైలానికి సోర్స్ పాయింట్ మార్చడం క్షమించరాని నేరం" అని కవిత మండిపడ్డారు. ఈ మార్పు వల్లనే ఆంధ్రప్రదేశ్‌తో వివాదాలు తలెత్తుతున్నాయని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపైనా కవిత విమర్శలు గుప్పించారు. 'నల్లమల పులి బిడ్డ'నని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు పనుల్లో తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని ఎద్దేవా చేశారు. కానీ, ప్రాజెక్టు పేరుతో రూ.6 వేల కోట్ల బిల్లులు చెల్లించి కమీషన్లు తీసుకున్నారని, ఇందులో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కూడా వాటా ఉందని సంచలన ఆరోపణలు చేశారు. దసరాలోపు పనులు ప్రారంభించకపోతే పాదయాత్ర చేసి కాంగ్రెస్‌ను ఎండగడతామని హెచ్చరించారు. తాము అధికారంలోకి వస్తే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కింద 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని కవిత హామీ ఇచ్చారు. నీటి పారుదలపై వాటర్ కమిషన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించేలా ప్రధాని మోదీపై ఒత్తిడి తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం కొడంగల్ ప్రతిష్ఠను మరింత పెంచుతుంది: రేవంత్ రెడ్డి

**కొడంగల్ బాలాజీ ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన సీఎం**
**అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా గ్రూపులు పక్కన పెట్టాలన్న సీఎం**
**కొడంగల్‌ను రాష్ట్రానికే కాకుండా దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్న రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం కొడంగల్ ప్రతిష్ఠను మరింత పెంచుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కర్ణాటకలోని భక్తులకు కూడా ఈ ఆలయం మరింత చేరువగా ఉంటుందని అన్నారు. కొడంగల్‌లో శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వరస్వామి (కొడంగల్ బాలాజీ) ఆలయ పునర్నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా యాగంలో పాల్గొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా కొడంగల్ బాలాజీ ఆలయ పునర్నిర్మాణంతో పాటు కొడంగల్‌లో 430 పడకల ఆసుపత్రి నిర్మాణం, దౌలతాబాద్ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం, కోస్గి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా గ్రూపులు పక్కనపెట్టి అందరం కలిసికట్టుగా పనిచేస్తే కొడంగల్ శాసనసభ నియోజకవర్గాన్ని రాష్ట్రానికే కాకుండా దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దగలుగుతామని అన్నారు. ప్రతి గ్రామంలో చిన్న సమస్యలు, బేదాభిప్రాయాలు ఉంటాయని, అవన్నీ పక్కన పెట్టి అందరూ కలిసి కట్టుగా ఉండాలని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని చాలామంది నాయకులు కలలు కన్నారని అన్నారు. కానీ వివిధ కారణాల చేత పలుమార్లు వాయిదాపడుతూ వచ్చిందని వ్యాఖ్యానించారు. నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకోవాలన్న సంకల్పంతో తలపెట్టిన పనులు 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆనాడు చదువుకోవడానికి కొడంగల్ వాసులు ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు అందరూ కొడంగల్ వచ్చేలా అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు చురుగ్గా పనిచేయాలని అన్నారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్‌కు కూడా సూత్రప్రాయంగా అనుమతులు తెచ్చుకున్నామని అన్నారు. ఇక్కడ అపారమైన సున్నపురాయి ఉందని తెలిపారు. టేకులగోడు ప్రాంతంలో పెద్ద ఎత్తున సిమెంట్ పరిశ్రమకు అన్ని అనుమతులు ఇచ్చామని అన్నారు. రాబోయే ఆరేళ్లలో సిమెంట్ పరిశ్రమ నిర్మాణం జరిగితే స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. పెద్ద ఇండస్ట్రియల్ పార్కును లగచర్ల దగ్గర నిర్మిస్తున్నట్టు చెప్పారు. కోస్గి నుంచి నేరుగా అంతర్జాతీయ విమానాశ్రయం వరకు 300 అడుగుల రోడ్డు వేస్తున్నట్లు చెప్పారు.

## హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన.. ఆ ప్రాంతాల్లో డ్రోన్లు ఎగురవేయవద్దు!

**ఎల్లుండి హైదరాబాద్‌కు రానున్న ప్రధాని మోదీ**
**బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఆంక్షలు**
**రేపు అర్ధరాత్రి నుంచి 24 గంటల పాటు అమల్లో ఆంక్షలు**
**డ్రోన్లు, పారా గ్లైడర్లను ఎగురవేయడం నిషేధం**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఎల్లుండి (మే 10) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. రాష్ట్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. మోదీ పర్యటన నేపథ్యంలో పోలీసులు హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఆంక్షలు విధించారు. బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో రేపు అర్ధరాత్రి 12 గంటల నుంచి 24 గంటల పాటు డ్రోన్‌లు, పారాగ్లైడర్‌లు, రిమోట్ కంట్రోల్ మైక్రో లైట్ విమానాలు ఎగురవేయడాన్ని నిషేధించారు. ఈ మేరకు మల్కాజ్‌గిరి పోలీసులు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో పౌరులు ఆంక్షలను పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## కేటీఆర్‌లా దోచుకోవడం, దాచుకోవడం తెలియదు: బండి సంజయ్ ఆగ్రహం

**బీఆర్ఎస్ హయాంలో రైతులకు బేడీలు వేసి ఇబ్బందులకు గురి చేశారన్న బండి సంజయ్**
**అలా హింసించడం తమకు తెలియదన్న బండి సంజయ్**
**వారిలా డ్రగ్స్ తీసుకోవడం తనకు తెలియదని వ్యాఖ్య**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌లా దోచుకోవడం, దాచుకోవడం తనకు తెలియదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు బేడీలు వేసి ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారని, అలా హింసించడం తనకు తెలియదని అన్నారు. వారిలా డ్రగ్స్ తీసుకోవడం కూడా తనకు తెలియదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం, ఫార్ములా ఈ రేస్ కేసు, విద్యుత్ కొనుగోళ్లలో అవినీతి చేయడం తమకు తెలియదని ఎద్దేవా చేశారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలని లేదంటే పరిస్థితులు మరోలా ఉంటాయని హెచ్చరించారు. వారి అహంకారం వల్లనే కేసీఆర్ ఓడిపోయి ఫామ్ హౌస్?కు పరిమితమయ్యారని వ్యాఖ్యానించారు. వరుస ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతున్నప్పటికీ కేటీఆర్‌లో మార్పు రావడం లేదని వ్యాఖ్యానించారు. పరేడ్ మైదానంలో ఈ నెల 10వ తేదీన జరగబోయే ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం వేల కోట్ల రూపాయల నిధులు ఇస్తోందని అన్నారు. కేంద్ర నిధులతో తెలంగాణలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందని అన్నారు. కేంద్రం నిధులివ్వకపోతే తెలంగాణ అభివృద్ధి చెందుతుందా అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధి కోసం మేం ఢిల్లీ నుంచి నిధులు తెస్తుంటే, కాంగ్రెస్ వాళ్లు మాత్రం ఇక్కడి నిధులను అధిష్ఠానానికి పంపుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని నడుపుకోవడానికి తెలంగాణ సొమ్ము ఉపయోగించుకుంటున్నారని ధ్వజమెత్తారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. మోదీ తెలంగాణ అభివృద్ధి కోసమే వస్తున్నారని బండి సంజయ్ అన్నారు.

## ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయి..

**అడ్డదారులు తొక్కొద్దు: యువతకు కొండా సురేఖ సూచన**
**వరంగల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించిన ప్రభుత్వం**
**యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దన్న కొండా సురేఖ**
**ఎన్ని ప్రయత్నాలు విఫలమైనా ఉద్యోగ ప్రయత్నాలు ఆపొద్దన్న కడియం కావ్య**

**వరంగల్, జై భీమ్ న్యూస్**

వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య చేసిన ప్రసంగాలు నిరుద్యోగులకు దిశానిర్దేశం చేశాయి. యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మత్తుపదార్థాలకు బానిస కావొద్దని కొండా సురేఖ గట్టిగా హెచ్చరించారు. నేటి తరంలో సామాజిక మార్పులు వేగంగా వస్తున్నాయని, యువత నిబద్ధతతో పనిచేస్తూ తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కేవలం ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని, అడ్డదారులు తొక్కొద్దని ఆమె హితవు పలికారు. ముఖ్యంగా ఉద్యోగ నియామకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. నిరుద్యోగ యువతలో ఉండే మానసిక ఒత్తిడిపై ఎంపీ కడియం కావ్య స్పందించారు. యువత ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని, ప్రతిరోజూ మనలో మనం యుద్ధం చేసుకుంటూ మనల్ని మనం మెరుగుపరుచుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్ని విఫలయత్నాలు ఎదురైనా ఉద్యోగ ప్రయత్నాలను ఆపకూడదని, కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. "మనం తప్పు చేయనంత కాలం ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు" అని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు నిరుద్యోగుల్లో ధైర్యాన్ని నింపాయి. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ మెగా జాబ్ మేళాకు నిరుద్యోగులు భారీగా హాజరయ్యారు. కలెక్టర్ సత్యశారదదేవి, ఎమ్మెల్యే నాగరాజు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్న ఈ కార్యక్రమం, వరంగల్ ప్రాంత యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో నిర్వహించారు.

# ఐపీఎల్‌లో భారీ మార్పులు.. 2028 నుంచి 94 మ్యాచ్‌ల మెగా టోర్నీ!

### 2028 నుంచి ఐపీఎల్‌ను 94 మ్యాచ్‌లకు విస్తరించాలని బీసీసీఐ ప్రణాళిక

### 10 జట్లకు పూర్తిస్థాయి హోమ్ అండ్ అవే ఫార్మాట్‌ను తిరిగి ప్రవేశపెట్టే యోచన

### కొత్త జట్లను చేర్చే ఆలోచన లేదన్న ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్

### టోర్నీ మధ్యలో తగ్గుతున్న ఆసక్తిని నిలబెట్టి, అభిమానులకు స్పష్టత ఇవ్వడమే లక్ష్యం

ఈ ప్రణాళిక అమలుకు ఐసీసీ ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్‌లో ప్రత్యేక విండో అవసరం

ప్రపంచంలోనే అత్యంత ఆదరణ పొందిన టీ20 లీగ్ ఐపీఎల్ స్వరూపాన్ని సమూలంగా మార్చేందుకు బీసీసీఐ భారీ ప్రణాళికలు రచిస్తోంది. 2028 సీజన్ నుంచి టోర్నీలో మ్యాచ్‌ల సంఖ్యను ఏకంగా 94కి పెంచాలని, పది జట్లకు పూర్తిస్థాయిలో హోమ్ అండ్ అవే ఫార్మాట్‌ను అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పు ద్వారా టోర్నీని మరింత ఆకర్షణీయంగా, అభిమానులకు మరింత సులభంగా అర్థమయ్యేలా చేయాలన్నది బోర్డు ప్రధాన ఉద్దేశం.

పూర్తిస్థాయి హోమ్ అండ్ అవే ఫార్మాట్ దిశగా అడుగులు

ప్రస్తుతం ఐపీఎల్‌లో 10 జట్లు ఉన్నప్పటికీ, 'వర్చువల్ గ్రూప్' విధానం అమలవుతోంది. దీనివల్ల ప్రతి జట్టూ అన్ని జట్లతో రెండేసి సార్లు తలపడటం లేదు. ఈ గందరగోళానికి తెరదించి, పాత పద్ధతిలో ప్రతి జట్టూ మిగిలిన తొమ్మిది జట్లతో రెండేసి మ్యాచ్‌లు (ఒకటి స్వదేశంలో, మరొకటి ప్రత్యర్థి గడ్డపై) ఆడేలా కొత్త ఫార్మాట్‌ను తీసుకురావాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ విధానంలో ప్రతి జట్టు లీగ్ దశలో 18 మ్యాచ్‌లు ఆడుతుంది. దీంతో టోర్నీ మొత్తం మ్యాచ్‌ల సంఖ్య ప్రస్తుత 74 నుంచి 94కి పెరుగుతుంది. ఈ ప్రణాళికలను ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ స్వయంగా ధ్రువీకరించారు.

కొత్త జట్లు లేవు.. నాణ్యతే ముఖ్యం: అరుణ్ ధుమాల్

మ్యాచ్‌ల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, కొత్త ఫ్రాంచైజీలను చేర్చే ఆలోచన లేదని అరుణ్ ధుమాల్ స్పష్టం చేశారు. "ప్రతి జట్టుకు సమానంగా హోమ్, అవే మ్యాచ్‌లు కల్పించాలంటే, మనం 74 నుంచి 94 మ్యాచ్‌ల వరకు వెళ్లవచ్చు. అయితే, జట్ల సంఖ్యను మాత్రం పదికి పరిమితం చేస్తాం" అని ఆయన వివరించారు. టోర్నీలో నాణ్యతను కాపాడటం, దేశీయ ప్రతిభావంతుల కొరత ఏర్పడకుండా చూడటానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

అసలు సవాల్ ఐసీసీ క్యాలెండరే

ఈ ప్రణాళిక అమలుకు అతిపెద్ద అడ్డంకి ఐసీసీ ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్ (ఎఫ్‌టీపీ). 2027 వరకు ఉన్న ప్రస్తుత క్యాలెండర్‌లో 94 మ్యాచ్‌ల టోర్నీకి సరిపడా సమయం లేదు. ఈ అదనపు 20 మ్యాచ్‌ల కోసం సుమారు మూడు వారాల సమయం అదనంగా అవసరమవుతుంది. అందువల్ల తదుపరి ఐసీసీ సైకిల్‌లో ఐపీఎల్ కోసం ప్రత్యేకంగా రెండున్నర నెలల విండోను సాధించడంపై బీసీసీఐ దృష్టి సారించనుంది.

ఆసక్తి తగ్గకుండా చూసేందుకే ఈ మార్పులు

గత కొన్ని సీజన్లుగా టోర్నీ మధ్య భాగంలో ("మిడ్-లీగ్ ఫెటీగ్") ప్రేక్షకుల్లో ఆసక్తి కొద్దిగా తగ్గుతున్నట్లు విశ్లేషణలు చెబుతున్నాయి. గ్రూపుల విధానంలోని పాయింట్ల పట్టిక గందరగోళంగా ఉండటమే దీనికి కారణమని భావిస్తున్నారు. అదే 'ఫుట్‌బాల్ తరహా' సింగిల్ లీగ్ టేబుల్ అయితే, ప్రతి మ్యాచ్‌కూ ప్రాధాన్యం పెరుగుతుంది. అభిమానులు చివరి వరకు ఆసక్తిగా టోర్నీని అనుసరిస్తారు. ఈ వ్యూహాత్మక మార్పు వాణిజ్యపరంగా కూడా ప్రసారకర్తలకు, వాటాదారులకు భారీ ప్రయోజనాలు చేకూరుస్తుందని బీసీసీఐ అంచనా వేస్తోంది.



# ఐపీఎల్ లో ఇవాళ... కేకేఆర్ వర్సెస్ డీసీ

### ఢిల్లీతో మ్యాచ్‌లో టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కేకేఆర్

### పిచ్‌ను అంచనా వేసేందుకే బౌలింగ్ చేస్తున్నామన్న రహానే

### టాస్‌తో సంబంధం లేకుండా ఆడేందుకు సిద్ధమన్న అక్షర్ పటేల్

### ఢిల్లీ జట్టులో రెండు మార్పులు.. కోల్‌కతాలో మార్పుల్లేవు

### ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం ఈ పోరుకు వేదికగా నిలుస్తోంది.టాస్ గెలిచిన అనంతరం కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే మాట్లాడుతూ.. గత కొన్ని మ్యాచ్‌లుగా ఈ పిచ్ విభిన్నంగా ప్రవర్తిస్తోందని, కొన్నిసార్లు భారీ స్కోర్లు, మరికొన్నిసార్లు స్వల్ప స్కోర్లు నమోదయ్యాయని గుర్తుచేశాడు. అందుకే, పిచ్‌ను ముందుగా అంచనా వేసి, దానికి అనుగుణంగా ఛేజింగ్ చేయడం సులువుగా ఉంటుందని భావించి ఫీల్డింగ్ తీసుకున్నట్లు వివరించాడు. తమ జట్టులో ఎలాంటి మార్పులు చేయలేదని రహానే స్పష్టం చేశాడు.మరోవైపు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగడంపై ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ స్పందించాడు. టాస్‌తో సంబంధం లేకుండా బ్యాటింగ్ అయినా, బౌలింగ్ అయినా తొలి బంతి నుంచే సిద్ధంగా ఉండాలని అన్నాడు. ఢిల్లీ పిచ్ నెమ్మదిగా ఉండటం వల్ల స్పిన్నర్లకు కాస్త సహకారం లభిస్తుందని అంచనా వేశాడు. తమ జట్టులో రెండు మార్పులు చేసినట్లు తెలిపాడు. టి.నటరాజన్ స్థానంలో ముకేశ్ కుమార్, కొత్తగా విప్రాజ్ నిగమ్ తుది జట్టులోకి వచ్చారని వెల్లడించాడు.పాయింట్ల పట్టికలో ఢిల్లీ ఏడో స్థానంలో ఉండగా, కేకేఆర్ ఎనిమిదో స్థానంలో కొనసాగుతోంది.


ఇరు జట్ల వివరాలు

కోల్‌కతా నైట్ రైడర్స్ అజింక్య రహానే (కెప్టెన్), అంగ్‌క్రిష్ రఘువంశీ (వికెట్ కీపర్), కామెరూన్ గ్రీన్, రోవ్‌మన్ పావెల్, మనీశ్ పాండే, రింకూ సింగ్, సునీల్ నరైన్, అనుకుల్ రాయ్, కార్తీక్ త్యాగి, వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి. ఇంపాక్ట్ సబ్స్: రమణ్‌దీప్ సింగ్, ఫిన్ అలెన్, తేజస్వి దహియా, నవదీప్ సైనీ, టిమ్ సీఫెర్ట్.

ఢిల్లీ క్యాపిటల్స్ పతుమ్ నిస్సంక, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీశ్ రాణా, సమీర్ రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్, అక్షర్ పటేల్ (కెప్టెన్), అశుతోష్ శర్మ, విప్రజ్ నిగమ్, మిచెల్ స్టార్క్, లుంగి ఎంగిడి, ముకేశ్ కుమార్.ఇంపాక్ట్ సబ్స్: కరుణ్ నాయర్, కుల్దీప్ యాదవ్, టి.నటరాజన్, అభిషేక్ పోరెల్, డేవిడ్ మిల్లర్.



# బౌలర్లకు అన్యాయం జరుగుతోంది.. ఆ నిబంధన మార్చండి: గంగూలీకి గవాస్కర్ కీలక సూచన



### క్రికెట్‌లో బ్యాటర్ల ఆధిపత్యంపై గవాస్కర్ ఆందోళన

### బౌన్సర్లకు సంబంధించిన వైడ్ నిబంధన మార్చాలని సూచన

### గతంలో బౌన్సర్లను తిరిగి ప్రవేశపెట్టడం వల్లే పించ్ హిట్టర్లు కనుమరుగయ్యారని వెల్లడి

### బౌలర్లకు న్యాయం చేయాలంటూ ఐసీసీ కమిటీ ఛైర్మన్ గంగూలీకి విజ్ఞప్తి

టీ20 క్రికెట్ వచ్చిన తర్వాత ఈ ఆట పూర్తిగా బ్యాటర్లకు అనుకూలంగా మారిపోయిందని, బౌలర్లకు తీవ్ర అన్యాయం జరుగుతోందని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆందోళన వ్యక్తం చేశాడు. బౌండరీల కుదింపు, కఠినమైన ఫీల్డింగ్ ఆంక్షలు, శక్తిమంతమైన బ్యాట్‌లతో బ్యాటర్లు రాజ్యమేలుతున్నారని, ఆటలో సమతుల్యత తీసుకురావడానికి ఐసీసీ వెంటనే నిబంధనలు మార్చాలని సన్నీ సూచించాడు. ముఖ్యంగా బౌన్సర్లకు సంబంధించిన "వైడ్ బాల్" నిబంధనను పునఃసమీక్షించాలని డిమాండ్ చేశాడు.ప్రస్తుతం బ్యాటర్ తల మీదుగా బంతి వెళ్తే, దానిని వెంటనే వైడ్ ఇస్తున్నారని, ఇది ఫాస్ట్ బౌలర్ చేతులు కట్టేసి బౌలింగ్ చేయమని చెప్పినట్లుగా ఉందని గవాస్కర్ పేర్కొన్నాడు. "ఒక ఫాస్ట్ బౌలర్‌కు కొంత వెసులుబాటు ఇవ్వాలి కదా? ఇప్పటికే బౌండరీలు చిన్నవి చేసి బౌలర్లను నష్టపరుస్తున్నారు. ఇప్పుడు తల మీదుగా వెళ్లే బంతిని వైడ్ అనడం వారిని మరింత బలహీనపరచడమే. బ్యాటర్ సాధారణంగా నిలబడినప్పుడు, అతని తల పైనుంచి దాదాపు ఒక అడుగు (బ్యాట్ హ్యాండిల్ పొడవు) ఎత్తు వరకు బౌన్సర్ వేసేందుకు అనుమతిస్తే, ఫాస్ట్ బౌలర్లకు కొంత ఉపశమనం లభిస్తుంది" అని గవాస్కర్ వివరించాడు.గతంలో పరిమిత ఓవర్ల క్రికెట్‌లో బౌన్సర్లు పూర్తిగా నిషేధించినప్పుడు జరిగిన పరిణామాలను గవాస్కర్ గుర్తుచేశాడు. "అప్పట్లో టెస్టుల్లో 9 లేదా 10వ స్థానంలో బ్యాటింగ్ చేసే ఆటగాళ్లు, వన్డేల్లో పించ్ హిట్టర్ల పేరుతో 3, 4 స్థానాల్లో వచ్చి ఆడేవారు. వసీం అక్రమ్, వకార్ యూనిస్, అంబ్రోస్, డొనాల్డ్, శ్రీనాథ్ వంటి మేటి బౌలర్లను కూడా వారు నిర్భయంగా బాదేసేవారు. ఎందుకంటే తలకు బంతి తగులుతుందనే భయం వారికి లేదు" అని అన్నాడు."నేను ఐసీసీ క్రికెట్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మిగతా సభ్యుల మద్దతుతో బౌన్సర్‌ను తిరిగి ప్రవేశపెట్టాం. ప్రతి బ్యాటర్‌కు ఓవర్‌కు ఒక బౌన్సర్ అనుమతించాం. దీంతో పించ్ హిట్టర్లు కనుమరుగయ్యారు. బౌలర్లకు వారి ప్రధాన ఆయుధం తిరిగి లభించింది. ఒక బ్యాటర్ ఎలాంటి షాట్ ఆడాలనే దానిపై మీరు ఆంక్షలు పెట్టనప్పుడు, బౌలర్ల విషయంలో ఎందుకు అన్ని ఆంక్షలు విధిస్తున్నారు?" అని గవాస్కర్ ప్రశ్నించాడు.ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఐసీసీ క్రికెట్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్న సౌరవ్ గంగూలీ రాబోయే సమావేశంలో బౌలర్ల గురించి ఆలోచించాలని గవాస్కర్ విజ్ఞప్తి చేశాడు. "తదుపరి ఐసీసీ సమావేశంలో దయచేసి బౌలర్ల గురించి కూడా ఆలోచించు సౌరవ్. వైడ్ బౌన్సర్ నిబంధనలో వారికి కొంత వెసులుబాటు కల్పించు. ఇది ఆటలో సమతుల్యతను కొద్దిగానైనా పెంచుతుంది" అని సన్నీ చెప్పుకొచ్చాడు.

## కోహ్లీ సలహాతో అతడినే బోల్తా కొట్టించిన యువ బౌలర్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇచ్చిన సలహాని అతనిపైనే అస్త్రంగా ప్రయోగించి వికెట్ తీశానని లక్నో సూపర్ జెయింట్స్ యువ పేసర్ ప్రిన్స్ యాదవ్ వెల్లడించాడు. గురువారం ఏకనా స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ రెండు బంతులు మాత్రమే ఆడి డకౌట్‌గా వెనుదిరిగాడు. ఈ కీలక వికెట్‌ను ప్రిన్స్ యాదవ్ తీయడం విశేషం.ప్రిన్స్ యాదవ్ మొదట ఒక అవుట్‌స్వింగర్ వేసి, ఆ తర్వాత 140.4 కిలోమీటర్ల వేగంతో పదునైన ఇన్‌స్వింగర్‌ను సంధించాడు. బంతిని అంచనా వేయడంలో విఫలమైన కోహ్లీ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. రన్ ఛేజింగ్‌లో విరాట్ కోహ్లీ డకౌట్ కావడం గత 9 ఏళ్లలో ఇదే తొలిసారి. 2017లో ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై చివరిసారిగా అతడు డకౌట్ అయ్యాడు.మ్యాచ్ అనంతరం ప్రిన్స్ యాదవ్ మాట్లాడుతూ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. "గత మ్యాచ్ తర్వాత విరాట్ భయ్యా నాతో మాట్లాడారు. పిచ్‌పై బంతి సీమ్ అవుతున్నప్పుడు, ఒకే లెంగ్త్‌లో బౌలింగ్ చేయాలని ఆయనే నాకు సలహా ఇచ్చారు" అని తెలిపాడు. కోహ్లీ ఇచ్చిన ఈ సలహానే తాను అతడికి వ్యతిరేకంగా ఉపయోగించానని పరోక్షంగా చెప్పాడు.ఈ మ్యాచ్‌లో ప్రిన్స్ అద్భుతంగా రాణించాడు. కోహ్లీతో పాటు దేవదత్ పడిక్కల్, జితేష్ శర్మ వికెట్లను కూడా పడగొట్టి 4 ఓవర్లలో 33 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 10 మ్యాచ్‌ల్లో 16 వికెట్లు తీసి, లక్నో తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.ఈ విజయంతో లక్నో తమ ప్లేఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. వరుసగా ఆరు ఓటముల తర్వాత విజయం సాధించింది. అయినప్పటికీ, 6 పాయింట్లతో లక్నో పట్టికలో అట్టడుగు స్థానంలోనే ఉంది. మే 10న చెన్నై సూపర్ కింగ్స్‌తో తమ తదుపరి మ్యాచ్ ఆడనుంది.



# 'సర్కే చునార్' సాంగ్ వివాదం.. క్షమాపణ చెప్పిన నటి నోరా ఫతేహి



'సర్కే చునార్' పాట వివాదంపై మహిళా కమిషన్ ఎదుట హాజరైన నోరా

రాతపూర్వకంగా క్షమాపణ చెప్పిన బాలీవుడ్ నటి

కొంతమంది అనాథ బాలికల చదువు బాధ్యత తీసుకుంటానని ప్రకటన

గతంలో ఇదే పాటపై సంజయ్ దత్ కూడా క్షమాపణ చెప్పిన వైనం

బాలీవుడ్ నటి నోరా ఫతేహి 'సర్కే చునార్' పాట వివాదంపై జాతీయ మహిళా కమిషన్ (చీజఔ) ఎదుట హాజరయ్యారు. ఈ పాటలో మహిళలను అభ్యంతరకరంగా చిత్రీకరించారన్న ఆరోపణల నేపథ్యంలో, ఆమె గురువారం ఢిల్లీలో కమిషన్ ముందుకు వచ్చి రాతపూర్వకంగా క్షమాపణలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎవరి మనోభావాలనూ దెబ్బతీయాలనే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు."నన్ను ఆ పరిస్థితిలోకి నెట్టారు. ఒక కళాకారిణిగా నా బాధ్యతను నేను అర్థం చేసుకున్నాను. జరిగిన దానికి క్షమాపణ చెబుతున్నాను," అని నోరా వివరించారు. ఈ వివాదానికి పరిష్కారంగా కొంతమంది అనాథ బాలికల విద్యా బాధ్యతలను స్పాన్సర్ చేయాలని నిర్ణయించుకున్నట్లు ఆమె వెల్లడించారు. కమిషన్ సభ్యులు తనకు ఎంతో సహాయం చేశారని పేర్కొన్నారు. 'కేడీ ది డెవిల్' చిత్రంలోని ఈ పాట హిందీ వెర్షన్‌పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన సంగతి తెలిసిందే. గత నెలలో ఇదే పాటకు సంబంధించి నటుడు సంజయ్ దత్ కూడా మహిళా కమిషన్ ఎదుట హాజరై క్షమాపణలు చెప్పారు. ఆయన కూడా 50 మంది గిరిజన బాలికల విద్యకు సహాయం అందిస్తానని ప్రకటించారు. తాను ఈ పాట కన్నడ వెర్షన్‌లో మాత్రమే నటించానని, హిందీ వెర్షన్ సాహిత్యం గురించి తనకు తెలియదని, తన అనుమతి లేకుండానే విడుదల చేశారని నోరా గతంలోనే స్పష్టం చేశారు. ప్రజల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో మేకర్స్ ఈ పాట హిందీ వెర్షన్‌ను యూట్యూబ్ నుంచి తొలగించారు.

# ఎన్నారై మోసం కేసు.. నటి అషురెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

తనపై నమోదైన కేసులో దర్యాప్తు నిలిపివేయాలని కోరిన అషురెడ్డి


దర్యాప్తు నిలిపివేతకు, కఠిన చర్యల నుంచి మినహాయింపునకు నిరాకరణ

పెళ్లి పేరుతో రూ.10.5 కోట్లు వసూలు చేశారంటూ ఆరోపణలు

కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణ జూన్ 9కి వాయిదా

పెళ్లి పేరుతో ఎన్నారై వ్యాపారవేత్తను మోసం చేశారన్న ఆరోపణలపై నమోదైన క్రిమినల్ కేసులో సినీ నటి అషురెడ్డికి (వెంకట అశ్వినిరెడ్డి) తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపైనా, తన తల్లి యశోదరెడ్డిపైనా నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని, దర్యాప్తును నిలిపివేయాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. కఠిన చర్యలు తీసుకోకుండా మినహాయింపు ఇవ్వాలన్న అభ్యర్థనను కూడా తోసిపుచ్చింది. ఈ కేసుపై గురువారం జస్టిస్ జె.శ్రీనివాసరావు విచారణ చేపట్టారు. పోలీసులు తప్పుడు ఆరోపణలతో కేసు నమోదు చేశారని, దర్యాప్తును నిలిపివేయాలని అషురెడ్డి తరఫు న్యాయవాది కోరారు. అయితే, ప్రభుత్వ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ కేసు నమోదుకు తగిన ఆధారాలున్నాయని తెలిపారు. సుమారు రూ.10.5 కోట్ల నగదు బదిలీ ఆన్‌లైన్‌లోనే జరిగిందని, దర్యాప్తు కొనసాగించాల్సి ఉందని కోర్టుకు వివరించారు. ఇప్పటికే పిటిషనర్‌కు 41ఏ నోటీసులు జారీ చేశామని కూడా పేర్కొన్నారు. లండన్‌లో ఉంటున్న తన కుమారుడు వై.వి.ధర్మేంద్రను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, అషురెడ్డి, ఆమె తల్లి పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేసి మోసం చేశారంటూ హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త వై. సత్యనారాయణమూర్తి హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, దర్యాప్తును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి నిరాకరించారు. కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ, తదుపరి విచారణను జూన్ 9వ తేదీకి వాయిదా వేశారు.






# 'ఇన్‌స్పెక్టర్ అవినాష్' సీజన్-2... డిఫరెంట్ క్యారెక్టర్లో ఊర్వశి రౌతేలా

'ఇన్‌స్పెక్టర్ అవినాష్' వెబ్ సిరీస్ రెండో సీజన్‌లో నటిస్తున్న ఊర్వశి

ఈ సీజన్‌లో తన పాత్ర మౌనంగా అస్తిత్వ పోరాటం చేస్తుందని వెల్లడి

సాహసోపేతమైన భార్య పూనమ్ మిశ్రా పాత్రలో మళ్లీ కనిపించనుంది

నందమూరి బాలకృష్ణ 'డాకు మహారాజ్' చిత్రంతో ఊర్వశికి భారీ విజయం

రణ్‌దీప్ హుడా ప్రధాన పాత్రలో నటించిన సిరీస్ ఇది

యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'ఇన్‌స్పెక్టర్ అవినాష్' రెండో సీజన్‌లో నటిస్తున్న బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా తన పాత్ర గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ సిరీస్‌లో ఆమె నమ్మకమైన భార్య పూనమ్ మిశ్రా పాత్రను పోషిస్తున్న సంగతి తెలిసిందే. రెండో సీజన్‌లో తన పాత్రకు చోదకశక్తిగా నిలిచే భావోద్వేగం "మౌనంలో దాగి ఉన్న అస్తిత్వ పోరాటం" అని ఆమె తెలిపారు.ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ, "ఈ సీజన్‌లో నా పాత్రను నడిపించే బలమైన భావోద్వేగం.. నిశ్శబ్దంలో దాగి ఉన్న మనుగడ. క్రైమ్ డ్రామాలలో చాలామంది హింస, అధికారం, యాక్షన్‌ను మాత్రమే చూస్తారు. కానీ, వాటి కింద భయం, భావోద్వేగ ఒంటరితనం దాగి ఉంటాయి. నా పాత్ర ఈ అంతర్గత సంఘర్షణను చాలా లోతుగా మోస్తుంది" అని వివరించారు.తన పాత్ర కేవలం భావోద్వేగాలతో కాకుండా, సంయమనంతో నడుస్తుందని ఊర్వశి పేర్కొన్నారు. "కొన్నిసార్లు బలం అంటే దూకుడుగా ఉండటం కాదు, నిశ్శబ్దంగా భరించడంలోనే అసలైన బలం ఉంటుంది. ఈ భావోద్వేగ సంక్లిష్టతే నన్ను ఈ పాత్రకు ఆకర్షించింది" అని ఆమె అన్నారు. యూపీకి చెందిన సూపర్ కాప్ అవినాష్ మిశ్రా నిజ జీవిత ఘటనల ఆధారంగా ఈ సిరీస్ తెరకెక్కింది. ఇందులో బాలీవుడ్ నటుడు రణ్‌దీప్ హుడా టైటిల్ రోల్‌లో నటించారు. మొదటి సీజన్ 2023లో విడుదలైంది. కాగా, బాలీవుడ్‌లో పలు చిత్రాల్లో నటించిన ఊర్వశి రౌతేలా, 2025లో నందమూరి బాలకృష్ణ సరసన 'డాకు మహారాజ్' చిత్రంతో టాలీవుడ్‌లో భారీ విజయాన్ని అందుకున్నారు. ఈ చిత్రంలోని 'దబిడి దిబిడి' పాట సోషల్ మీడియాలో సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు.